కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సుల్తానాబాద్‌రూరల్, మే10 : మండలంలోని ఐతరాజ్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి మల్లారెడ్డి ఇటీవల మృతి చెందాడు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతిడి కుమారులు సంపత్ రెడ్డి, రాజిరెడ్డిని మృతికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. వెంట మాజీ ఎంపీటీసీలు దీకొండ భూమేశ్ కుమార్, ఎర్రం విజయ-రమణారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దాసరి మధుసూదన్ రెడ్డి, నాయకులు రమణరెడ్డి, దాసరి సత్యనారాయణ రెడ్డి, పబ్బతి రాజిరెడ్డి, దాసరి నారాయణరెడ్డి, ఎలుక కమలాకర్ రెడ్డి, కొత్తూరి రామయ్య తదితరులు ఉన్నారు.

రాజన్న కోడెలకు పశుగ్రాసం వితరణ

సుల్తానాబాద్‌రూరల్,మే10: వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం కోడెలకు పశుగాసం వితరణ చేశారు. మండలంలోని కనుకుల గ్రామంలోని శ్రీ జానకీ రామ ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కనుకుల, రామునిపల్లి, మారుతినగర్, గ్రామాల నుంచి ట్రాక్టర్ ఓనర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, రైతులు దాదాపుగా 42 ట్రాక్టర్లతో పశుగ్రాసంను రాజన్న ఆలయానికి తరలించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్ల నుంచి వేములవాడ ఆలయానికి తరలిస్తున్నట్లు తెలిపారు. రైతులు పశుగాసాన్ని వృథా చేయకుండా గోమాతలకు అందించాలన్నారు.

ధాన్యం లారీ బోల్తా

ఓదెల, మే 10: మండల కేంద్రం నుం చి ధాన్యం లోడ్‌తో వెళ్తున్న లారీ శనివారం ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన బోల్తా పడింది. రోడ్డుపై మతిస్థిమితం లేని మహిళ రావడం తో ఆమెను తప్పించే క్రమంలో లారీని రోడ్డు పక్కకు దించి ఎక్కించే సమయంలో లారీ బోల్తా పడినట్లు పత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ లారీ ఓదెల నుంచి సుల్తానాబాద్ రైస్ మిల్లుకు వెళ్తుంది. ప్రమాదంలో ఎవరికీ ఏమి కాలేదు.

మండల టాపర్‌కు సన్మానం

సన్మానిస్తున్న పూర్వ ప్రజాప్రతినిధులు

ఎలిగేడు, మే 10 : మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి టాపర్‌ను మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన కోడూరి సాహిత్యను ఎలిగేడు పంచాయతీ పూర్వప్రజాప్రతనిధులు సన్మానించి ఆశీర్వదించారు. వారు మాట్లాడుతూ, మున్ముందు చదువుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఎలిగేడు పంచాయతీ పూర్వ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, పూర్వ వార్డు సభ్యులు మామిడాల రమేశ్, కవ్వంపల్లి నారాయణ, బుర్ర రాజు, సతీశ్ బాబు, రామచంద్రం, సాహిత్య తల్లి దండ్రులు కోడూరి సద్యారాణి ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

పీవీ రావు జయంతి

గోదావరిఖని, మే 10 : మాలకుల సంఘం నేత పీవీ రావు జయంతి శనివారం స్థానిక ప్రధానచౌరస్తాలో మాల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరిల్పంచారు. ఇక్కడ మాల సంఘం నాయకులు ముక్క సుదర్శన్, లక్ష్మణ్‌రావు, మాలెం మధు సోగాల వెంకటి, కుమార్, ఊలయ్య, ఎరుకల లింగమూర్తి, ఈద రాంచందర్, పులి మోహన్, మాదాసు రామ్మూర్తి, గడ్డం నారాయణ, మొండి, కిష్టయ్య, రమేశ్, రామస్వామి ఉన్నారు.

సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, మే 10: ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మె ఏఐటీయూసీ వాల్‌పోస్టర్‌ను శనివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ, కేంద్రం తీసుకొవచ్చిన నాలుగు లేబర్‌కోడ్ల రద్దు కోసం తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. యూనియన్ ఆర్జీ-1 అధ్యక్షుడు ఏంఏ గౌస్, నాయకులు అబ్దుల్ గని, సీపీఐ నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, జైపాల్‌రెడ్డి, రమేశ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి ఇన్‌చార్జి మండల పంచాయతీ అధికారిగా సంపత్‌బాబు

పెద్దపల్లి రూరల్, మే 10: పెద్దపల్లి ఇన్‌చార్జి మండల పంచాయతీ అధికారిగా.. మండలంలోని నిట్టూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి జనగామ సంపత్‌బాబు విధులను నిర్వర్తించను న్నారు. ప్రస్తుతం ఎంపీవోగా పనిచేస్తున్న ఎండీ ఫయాజ్ అలీ హజ్ యాత్రకు వెళ్తున్నందున సెలవు పెట్టడంతో మండల అభివృద్ధిని పర్యవేక్షించేందుకు గాను పెద్దపల్లి మండలంలోని నిట్టూరు పంచాయతీ కార్యదర్శి జనగామ సంపత్‌బాబును పెద్దపల్లి ఇన్‌చార్జి ఎంపీవోగా పంచాయతీరాజ్ కమిషనర్ నియమించారని, జూన్ 30 వరకు ఎంపీవోగా సంపత్ బాబు పనులను పర్యవేక్షిస్తారని ఎంపీడీవో శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

యువకుల ఉసురు తీస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్

రామగిరి మే 10 : సింగరేణి కార్మిక క్షేత్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో చిక్కుకొని అనేక మంది యువకులు ఉసురు తీసుకుంటున్న వైనం నెలకొంది. ఇంట్లో గదిలో నాలుగు గోడల మధ్యన సెల్‌ఫోన్ చేతుల్లో పట్టుకొని అన్‌లైన్‌లో అడుతున్న మూడు ముక్కల బెట్టింగ్‌తో ఆర్థికంగా చితికిపోతున్న ఘటనలు నిత్య కృత్యంగా జరుగుతున్నాయి. చేతిలో డబ్బులు లేకున్న లోన్ యాప్‌ల ద్వారా రుణం పొంది ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. బెట్టింగ్ గేమ్‌కు బానిసై డబ్బులు లేకపోవడంతో చివరకు అటు ఆడలేక ఆటను వీడలేక ఆత్మహత్యలతో ప్రాణాలను తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో సెంటినరీకాలనీకి చెందిన సింగరేణి కార్మిక కుటుంబానికి చెందిన అనేక మంది యువ కార్మికులు కొత్తగా ఉద్యోగాలు పొంది విధులకు ఎగనామం పెట్టి ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లు ఆడుతున్నారు. ఇటీవల సెంటినరీకాలనీకి చెందిన ఓ యువకుడు ఆన్‌లైన్ లైన్ బెట్టింగ్ మాయలో చిక్కుకొని ఉన్న డబ్బు అంతా పోగొట్టుకున్నారు. ఆయన చేసేది కాంట్రాక్ట్ ఉద్యోగం యాప్‌లోన్‌లో తీసుకున్న అప్పు తీర్చాలేక చేసిన అప్పు రూ. 4 లక్షలు తన తండ్రి చేత కట్టించి ఇక నేను ఆన్‌లైన్ బెట్టింగ్ జోలికి పోనని మాట ఇచ్చాడు. అయినా బెట్టింగ్ యావ వదులలేదు. మళ్లీ ఈ బెట్టింగ్ ఆడేందుకు చేతిలో డబ్బులు లేక మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటనే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వాలు ఆన్‌లైన్ బెట్టింగ్‌పై నిషేధం విధించి యువకులకు అవగాహన కల్పిస్తున్నా మొబైల్‌లో మాత్రం బెట్టింగ్ యాప్‌ను తొలిగించకపోవడం బెట్టింగ్ జూదానికి దూరం కాలేక పోవడం కోసమెరుపు.

సైనికా వందనం

- నీ త్యాగం వృథా కాదు
- అమరుడు మురళీనాయక్‌కు ఘన నివాళి

పెద్దపల్లి టౌన్ : మురళీనాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

పెద్దపల్లి టౌన్, మే 10 : భారత్-పాక్ సరిహద్దులో జరుగుతున్న యుద్ధంలో పాక్ జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన మురళీనాయక్ చిత్ర పటానికి పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. శనివారం మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు మురళీనాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తిర్రి తిరుపతిగౌడ్, తిరుమల్ మాట్లాడారు. దేశం కోసం అతి చిన్న కుటుంబంలో పుట్టిన మురళీనాయక్ 2022లో అగ్నివీర్‌లో ఉద్యోగం పొంది. అస్సాహం, పంజాబ్, రాష్ట్రాల్లో విధులు నిర్వర్తించి భారత్-పాకిస్తాన్ బార్డర్ సరిహద్దులో ప్రస్తతం డ్యూటీ చేస్తుండగా, పాక్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందాడని, నీ మరణం వృథాపోదని, నీ త్యాగం ఎన్నటికీ ఈ గడ్డ మరవదని, సైనికా వందనం అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ యుద్ధ సమయంలో భారత జవాన్లకు దేశ ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ సభ్యులు పల్లే కనకయ్య, సత్యనారాయణ, తాళ్ల కల్యాణ్, ప్రసాద్, వెంకన్న, అన్న శ్రీనివాస్, రమేశ్, ధర్మయ్య, చంద్రమౌళి, మధు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఓదెల : నివాళుర్పిస్తున్న ఉపాధి కూలీలు

నివాళులర్పించిన ఉపాధి కూలీలు

ఓదెల, మే 10: దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్‌కు మండలంలోని గుంపుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు శనివారం నివాళులర్పించారు. చదువు రాని నిరక్షరాస్యులైన కూలీలు సైతం ఆర్మీ జవాన్లకు బాసటగా నిలవడం గమనార్హం. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈజీఎస్ కూలీలు తాము పని చేస్తున్న స్థలంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

కోల్‌సిటీ : జాతీయ పతాకంతో ర్యాలీ తీస్తున్న రిక్రియేషన్ క్లబ్ ప్రతినిధులు

జయహో భారత్..

- ఇండియన్ ఆర్మీకి వెల్లువెత్తిన మద్దతు
- భారీ జాతీయ పతాకంతో సంఘీభావ ర్యాలీ

కోల్‌సిటీ, మే 10: పాక్ ఉగ్రవాదులను తుదముట్టించే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలనీ, భారత జవానులకు భరతమాత విజయం అందించాలంటూ వీర సైనికులకు రామగుండం రిక్రియేషన్ క్లబ్ (ఆర్ఆర్‌సీ) మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శనివారం గోదావరిఖని భారీ జాతీయ పతాకంతో సంఘీభావ ర్యాలీ చేపట్టారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం టీ జంక్షన్ వద్ద నుంచి మొదలైన ఈ ర్యాలీలో క్లబ్ సభ్యులు జయహో భారత్ అంటూ నినాదాలతో ర్యాలీ చౌరస్తా వరకు కొనసాగింది. దారి పొడవునా దేశభక్తి పరిఢవిల్లింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని, పాక్ ఉగ్రవాదులు అణచివేసేందుకు విరోచిత పోరాటం చేస్తున్న మన భారత జవానులకు దేశ ప్రజల ఆత్మవిశ్వాసమే ఊపిరై మరింత మనోధైర్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, కోశాధికారి అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవన్‌బాబు నిట్టూరి, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి, రాజేంద్రకుమా ర్, రామస్వామి, సుధాకర్, ఓదెలు, శంతన్‌కుమార్, శ్రీనివాస్, సత్యనారాయం, కొత్త శ్రీనివాస్, పొలాడి శ్రీనివాస రావు, కృష్ణ, సంతోష్‌రావు, రాము, సదయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపారనష్టం

- వరదకు కొట్టుకుపోయిన ధాన్యం
- పరిశీలించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం: తడిసిన ధాన్యంను పరిశీలిస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం, మే 10 : మండల కేంద్రంలో శనివారం అకాల వర్షం కురవడంతో రైతుల వరి ధాన్యం తడిసి నష్టం వాటిల్లింది. వాన సు మారు 20 నిమిషాల పాటు ఏకధాటిగా కురిసిం ది. దీంతో స్థానిక మార్కెట్ యార్డులో రైతులు పోసిన వరి ధాన్యం తడిసింది. రైతులు తమ పంట పొలాల నుంచి పోసిన వరి ధాన్యంను ట్రాక్టర్లలో తీసుకువచ్చి మార్కెట్ యార్డు ఆవరణలో ఆరబెట్టారు. త్వరగా తేమ రావడం కోసం రైతులు వరి ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పకుండా ఎండపోశారు. అయితే మధ్యాహ్నం సమయంలో అకస్మాత్తుగా ఆకాశం మేఘావృతమై అకాల వర్షం కురిసింది. దీంతో ఆర బెట్టిన వరిదాన్యం తడిసి నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. మార్కెట్ యార్డు ఆవరణ ఏటవాలుగా ఉండడంతో వరద నీరు పోవడంతో కొందరి రైతుల వరి ధాన్యం కొట్టుకొని మార్కెట్ గేటు దాటిపోయింది. దీంతో రైతులు కొట్టుకపోయిన ధాన్యాన్ని కుప్ప చేయడానికి నాన తండాలు పడ్డారు. ఆరుగాలం కష్టిం చి పండించగా చేతికి వచ్చిన ధాన్యం చేజారి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశా రు. తడిసిన ధాన్యా న్ని ప్రభుత్వం కొని తమకు న్యా యం చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. కాగా సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ యార్డును సందర్శించి తడిసిన ధాన్యంను పరిశీలించారు. తడిసిన ధాన్యంను కొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరగా ఆయన స్పందించి ఫోన్‌లో జిల్లా మా ర్కెటింగ్, జిల్లా సహకార అధికారితో మాట్లాడి తడిసన ధాన్యం ను కొనాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, డైరెక్టర్ కాంపల్లి రాజేశం తదిత రులు ఉన్నారు. కాగా ధర్మారం మండల కేంద్రం లో గాలి దుమారానికి గంధం లక్ష్మణ్, బచ్చలి పోచయ్య అనే వ్యర్తులకు చెందిన షెడ్లపై ఉన్న రేకులు విరిగి కింద పడ్డాయి.తమను ప్రభుత్వం ఆదు కోవాలని బాధితులు కోరారు. కాగా, మం డల కేంద్రంలో గాలి దుమారానికి ఓ చెట్టు కరీంనగర్-రాయపట్నం రహదారిపై పడి రా కపోకలకు అంతరాయం కలగగా స్తానిక పోలీసులు స్పందించి దానిని తొలగించి పక్కకు తీయించారు.

పెద్దపల్లి రూరల్, మే 10: అప్పన్నపేట, పెద్దపల్లి సింగిల్ విండో కేంద్రాలతో పాటు ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ కొనుగోళ్లు చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో శనివారం భారీ వర్షానికి తడిసి ముద్దయ్యాయి. సకాలంలో కొనుగోళ్లు జరిగి మిల్లులకు ధాన్యాం తరలించి ఉంటే ఏ గ్రామంలోనూ ధాన్యం కుప్పలు ఇప్పటి వరకు ఉండేవి కావని రైతులు వాపోతున్నారు.

ఖని ఆర్టీసీ బస్టాండ్‌లో బాంబు స్క్వాడ్ తనిఖీ

ఖనిలో బాంబు స్క్వాడ్ తనిఖీలు

ఫర్టిలైజర్‌సిటీ, మే 10: భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీసు కమిషనర్, జిల్లా డీసీపీ, ఏసీపీ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రజల రద్దీ ప్రదేశాల్లో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు జరిగాయి. గోదావరిఖని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, మెడికల్ కళాశాల, దవాఖాన, సింగరేణి ఏరియా దవాఖాన, జీఎం కార్యాలయం, కోర్టు పరిసరాలతో పాటు జన సంచారంతో రద్దీగా ఉండే ప్రాంతాల్లో బాంబు డిస్పోజల్ టీం, డాగ్స్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో పాల్గొని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత చర్యల్లో భాగంగా డాగ్, బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియపరుచాలన్నారు. వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐలు భూమేశ్, రమేశ్, శ్రీనివాసులు, కోటేశ్వర్, తదితదరులు ఉన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయాలి

హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్

విద్యార్థులకు పోత్సాహక బహుమతులను అందజేస్తున్న చంద్రకుమార్

సుల్తానాబాద్‌రూరల్, మే10 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు తల్లిదండ్రులు తమవంతు కృషి చేయాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్య వైశ్య భవన్‌లో శనివారం ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చూపిన జిల్లా స్వర్ణకారుల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారం కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా స్వర్ణకారుల సంఘం, సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకారుల సంఘం సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను శాలువాలతో సన్మానం చేసి, ప్రోత్సాహ బహుమతులను హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, సినీ నటులు సంపూర్ణే బాబు, బలగం సినిమా నటుడు సత్యనారాయణ, రాజయ్యల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, సుల్తానాబాద్ పట్టణ కోశాధికారి కనపర్తి భాస్కరాచారి, జిల్లా, రాష్ట్ర నాయకులు కందుకూరి పూర్ణాచారి, సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు పొలాస సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, ఉపాధ్యక్షుడు కందుకూరి ఈశ్వరాచారి, చిరు మోజు వీరాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్, వేణు, బెజ్జంకి రవి, చందు, మహేందర్, శ్రావణ్, సదానందం, రాజేందర్, వెంకటస్వామి, కట్ట సత్యం, రవీందర్ ఉన్నారు.

ముఖ్య అధికారులతో జీఎం సమీక్షా సమావేశం

అధికారులతో మాట్లాడుతున్న జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, మే 10 : దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై కేంద్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు.. ఆర్జీ-2 ఏరియా జీఎం రాముడు డివిజన్‌లో పని చేస్తున్న ముఖ్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం జీఎం చాంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సూచించిన ఆదేశాల మేరకు సంస్థలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సమీక్షించారు. సెలవుల్లో వున్న ప్రతి అధికారి వెంటనే విధుల్లో చేరాలని, విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ఐడీ కార్డు వెంట తెచ్చుకోవాలని అనుమానితులు, గుర్తు తెలియని వారు ఏవైరాన గనులు, డిపార్టుమెంట్లలో సంచరిస్తే సెక్యూరిటీ సిబ్బందికి తెలియజేయాలని గుర్తు తెలియని వ్యక్తులు పార్కిల్స్ తీసుకవస్తే స్వీకరించవద్దని తదితర అంశాలపై అధికారులతో సమీక్షించి ఆయా గనులపై వెంటనే అమలు చేయాలని సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, ఏజీఎం ఎర్రన్న, ఓసీపీ-3 అధికారి ఉదయ్ హరిజన్, వీకేపీ అధికారి నేహ్రూ, రక్షణాధికారి సంతోష్ కుమార్, డీజీఎం(ప) అనిల్ కుమార్ పాల్గొన్నారు.

'కళోత్సవాలకు రారండి'

కోల్‌సిటీ, మే 10 : ఈ నెల 17న గోదావరిఖనిలో నిర్వహిస్తున్న కళోత్సవాలకు కళాభిమానులు తరలిరావాలని గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖనిలోని ఎన్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలోని స్ఫూర్తి భవన్‌లో కళా సంఘాల సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళోత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 17న స్థానిక ఆర్‌సీవోఏ క్లబ్‌లో అంగరంగ వైభవంగా కళోత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ అధికారులు, కళాకారులు, ప్రముఖులు, రామగుండం శాసన సభ్యులు అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. కళా సంఘాల సమాఖ్య 37వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జరిగే ఈ వేడుకల్లో కళాకారులు వివిధ కళారూపాలు ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మధు, రాజమౌళి, రాజమౌళి, వాసు, వెంకటరాజం, వెంకటి, అంజయ్య, లలిత పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాపై జీఎం సమీక్ష

గోదావరిఖని, మే 10: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఈ నెల 18న ఏర్పాటు చేయనున్న మెగా జాబ్‌మేళాపై శనివారం ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ జీఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా చెపడుతున్న ఈ జాబ్‌మేళాకు సంబంధించిన పనుల ప్రణాళికలపై జీఎం చర్చించారు. నిరుద్యోగ యువతకు ఎక్కడ ఇబ్బందులు కలుగకుండా సజావుగా మేళా నిర్వహణకు చెపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసక్తి గల నిరుద్యోగులు పదోతరగతి లోపు, లేదా పదోతరగతి నుంచి పీజీ, సాంకేతిక విద్య, ఇతరపై చదువులు చదివిన వారు రెండు పాస్ ఫొటోలు, జిరాక్స్ సర్టిఫికెట్లతో ఆర్జీ-1 జీవీటీసీ వద్ద ఈ నెల 16తేదిలోపు ధరఖాస్తులను అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9491144252 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఇక్కడ డీజీ ఎం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు ఆంజనేయులు, శివనారాయణ, కర్ణ, వరప్రసాద్, డాక్టర్ అంబిక, రవీందర్‌రెడ్డి, లక్ష్మీరాజం, ధనలక్ష్మీబాయి, శ్రావణ్‌కుమార్, అశోక్‌రావు, రాజేశ్వర్‌రావు, ఉన్నారు.

పరిహారం అందించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని రూరల్, మే10 : జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలన్నారు. రైతులు అందించిన భూముల్లో ఉన్న బావులు, మోటర్లు, పైప్ లైన్, పండ్ల, అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని తెలిపారు. నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూముల్లో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి, అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం.. అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం.. జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేశ్, జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహసీల్దార్ కుమారస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తబితా ఆశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

జ్యోతినగర్, మే 10 : రామగుండం నగరపాలక సంస్థ మాజీ వైస్ చైర్మన్ తానిపర్తి గోపాల్‌రావు-విజయలక్ష్మి దంపతుల కుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భాను ప్రకాశ్‌రావు శనివారం తన పుట్టిన రోజును రామగుండంలోని తబితా ఆశ్రమంలో చేపట్టారు. అనాథ పిల్లల మధ్య కేక్‌కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

కల్వచర్లలో గంజాయి స్వాధీనం

రామగిరి మే 10 : మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి కల్వచర్ల గ్రామ కమాన్ వద్ద శనివారం అనుమానాస్పదంగా తిరుగుతున్న అదే గ్రామానికి చెందిన పులి రాకేశ్ వద్ద 90 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు రామగిరి పీఎస్ ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు రాకేశ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT : KARIMNAGAR
ARB No. M/KA 829 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ...Disputant
AND
KOSARI RAJESH & Others ...Opponents
NOTICE
To,
O-4 PAIDIPELLI SRINIVAS, S/o. RAJEERU, R/o.H.No. 16-7-290, Ramesh Nagar, Godavarikhani Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money.In the Past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **